

RNI : TGTEL/25/A0554

# మనం ప్రజలు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ & చైర్మన్ - దూపటి సుమన్

సంపుటి : 02 సంచిక : 99 ఎడిటర్ చైర్మన్ దూపటి సుమన్, ఆదివారం 25-10-2026 పేజీలు : 8 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

మనం ప్రజలు దిన పత్రికలో తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారిగా విలేకర్లు కావలెను. స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారిగా ఆర్‌సి ఇంచార్జీలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రవీణ్యం, అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. కొత్తవారికి అవకాశం కలదు.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 9704547484





ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యరాజ్య సమితి స్థాపన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రేణుక గారు అధ్యక్షత వహించగా, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి కె. రమేశ్ గారు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. బి. రేణుక గారు మాట్లాడుతూ ప్రపంచ శాంతి, అభివృద్ధి, మానవ హక్కుల పరిరక్షణలో ఖచీూ పాత్ర అత్యంత ప్రాధాన్యత కలిగింది. విద్యార్థులు ప్రపంచ పౌరులుగా ఆలోచిస్తూ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలి" అని తెలిపారు. రాజనీతి శాస్త్ర విభాగధిపతి కె. రమేష్ గారూ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి యొక్క చరిత్ర, అంతర్జాతీయ ప్రాధాన్యతపై మరియు దాని ప్రధాన అంగాల గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు ఖచీూ యొక్క చరిత్ర, లక్ష్యాలు, అంతర్జాతీయ ప్రాధాన్యతపై ప్రసంగాలు చేసి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల పోరాటానికి టీడీపీ అండ

## న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

### ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి టీడీపీ నాయకులు

**మనం ప్రజలు/హనుమకొండ** హనుమకొండ కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మొక్కిరాల జనార్ధన్‌రావు, పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ప్రజలకు నిరంతరం వైద్య సేవలందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మొక్కిరాల జనార్ధన్‌రావు డిమాండ్ చేశారు. ఉద్యోగుల హక్కుల సాధనకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కందుకూరి నరేష్ స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 78 క్యాడర్లలో పనిచేస్తున్న 17 వేల మందికి పైగా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని టీడీపీ నాయకులు కోరారు. ఎలాంటి షరతులు లేకుండా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ జీతాలు, బిల్లులు వెంటనే చెల్లించి, ప్రతి నెలా ఐదో తేదీలోపు వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. వార్షిక ఇంక్రిమెంట్లు, బదిలీ సౌకర్యాలు, ప్రసూతి సెలవులు, పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరపాక ప్రభాకర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హనుమకొండ సాంబయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు దీక్షకు మద్దతు తెలిపారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను



ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

# మృత్యువు కుటుంబాలను పరామర్శించిన డా.పగడాల కాళీప్రసాద్ రావు



**మనం ప్రజలు/ఆత్మకూరు** ఆత్మకూరు మండలంలో ఇటీవల మృతి చెందిన ఉప్పుల లింగమూర్తి మరియు గంటా ప్రమీల మరియు పెంచికలపేట గ్రామానికి చెందిన పసుల లక్ష్మీనర్సు కుటుంబాలను పగడాల కాళీప్రసాదరావు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆప్తులను కోల్పోయి దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, బాధిత కుటుంబాలకు తన సానుభూతిని వ్యక్తం చేసి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి,దామెర అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ మాజీ జడ్పీటీసీ టీంగిలికారి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ జిల్లా నాయకులు వంగాల బుచ్చిరెడ్డి సముద్రాల రవి మామూనూరి శ్రీనివాస్ పీసాల సాంబయ్య జక్కుల మహేందర్ జిట్టె మధు బూర దశరథం బలభద్ర కైలాసపతి పాయిరాల రాజేందర్ వేల్పుగొండ రవి ఉప్పుల కుమార్ మరియు మృతుల కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేట పట్టణ, రూరల్ బీజేపీ కార్యవర్గ సమావేశం.. ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రత్యేక కార్యాచరణ

### పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి -- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**మనం ప్రజలు అక్టోబర్ 24** భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ, రూరల్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఇన్‌చార్జిలుగా దేవేందర్ రెడ్డి గారు, రంజిత్ గారు హాజరై పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యక్రమాలు, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠను మరింత పెంపొందించేందుకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా ప్రయోజన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించాలని తెలిపారు.

**రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి**

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు పేర్కొన్నారు. పట్టణం, రూరల్ పరిధిలో క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ఎన్నికలకు సంబంధించి రూపొందించిన కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి కార్యకర్తకు నిర్దిష్ట బాధ్యతలు అప్పగించుకొని, సమన్వయంతో ముందుకు సాగినప్పుడే పార్టీ ఆశయాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లగలమని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం, కార్యకర్తల బాధ్యతలు, ప్రజా సమస్యలపై పోరాటం, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. పార్టీ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ నర్సంపేట పట్టణం, రూరల్ ప్రాంతాల్లో బీజేపీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతమే లక్ష్యం.. కార్యకర్తల సమన్వయమే బలం.. ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుదాం! ఈ కార్యక్రమం లో....ఎమ్మెల్సీ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ మరియు రూరల్ అధ్యక్షులు గూడూరు సందీప్, తనుగులు అంబేద్కర్, నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, మాజీ ఎంపీటీసీ రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి ,వరంగల్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శీలం సత్యనారాయణ, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జిరుపుల వీరన్న, సీనియర్ నాయకులు బాల్నే జగన్, కూనమల్ల పృథ్వీరాజ్, బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నియోజకవర్గ యువ మోర్చా కన్వీనర్ ఆముదాల రవేష్ మరియు బిజెపి ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు,కోశాధికారులు బిజెపి నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు మోర్చ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# క్రీడలకు చేయూత.. యువతకు ప్రోత్సాహం అందిస్తున్న రాయిడి దుష్యంత్ రెడ్డి

## జాతీయ స్థాయి రగ్బీ టోర్నమెంట్‌కు ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు

**నర్సంపేట:** క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ యువ నాయకులు రాయిడి దుష్యంత్ రెడ్డి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఎస్‌జీఎఫ్ (రా+ఖీ) అండర్-19 బాలబాలికల రగ్బీ స్టేట్ సెలక్షన్ కమ్ టోర్నమెంట్‌లో వరంగల్ జిల్లా జట్టుకు స్పాన్సర్‌గా నిలిచి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి, వచ్చే నెల ఢిల్లీలో జరగనున్న అండర్-19 జాతీయ స్థాయి రగ్బీ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు ఇద్దరు క్రీడాకారులు ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారుల్లో బాయ్స్ విభాగం నుంచి మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్యపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కే. సోమనాథ్, గర్ల్స్ విభాగం నుంచి వరంగల్ జిల్లా నర్సంపేటలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాలకు చెందిన బి. రక్షిత ఉన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు రాయిడి దుష్యంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, రాబోయే జాతీయ స్థాయి పోటీల్లోనూ అద్భుత ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు, ఆర్థిక పరిస్థితులు ప్రతిభకు అడ్డంకిగా మారకుండా క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. యువతకు అండగా.. క్రీడాకారుల విజయానికి తోడుగా.. రాయిడి దుష్యంత్ రెడ్డి!



## రామాపురం డీలర్లకు . క్యూఆర్ కోడ్ గూర్చి వివరిస్తున్న. ఎన్ఫోర్స్మెంట్ డీటీ. వెంకట్ రెడ్డి



**రామాపురం, మనం ప్రజలు 23**రామాపురం మండల నందు ఈరోజు జరిగినటువంటి డీలర్ల సమావేశంలో ఎన్ఫోర్స్మెంట్ డీటీ వెంకటరెడ్డి మరియు డిఎస్ఓ ఆఫీస్ చెన్నకేశవ ఎన్ఐసి టిఎంయు. వీరి ద్వారాఈరోజు జరిగినటువంటి సమావేశంలో డీలర్లకు అవగాహన కల్పించడం జరిగినది అంతేకాకుండా డిటి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతిడీలరు పెండింగ్ ఉన్న ఈ కేవైసీని అప్డేట్ చేయాలి మరియు కొత్త రేషన్ కార్డులు ఆధార్ లింకు చేయాలి మరియు 50% పి ఆర్ కోడ్ లేనివి 15 వస్తే మ్యాన్యువల్ గా తీసుకోవచ్చు ఆ పైన వచ్చిన బ్యాగులను ఎన్ఫోర్స్మెంట్ డీటీ గారికి తెలియపరచినచో పై అధికారులకు తెలియజేసి రెట్టి ఫైవ్ చేయించబడును ప్రతి డీలర్ ఎంఎల్ఎస్ స్టార్ట్ పాయింట్ దగ్గరకు పోయి తూకము సరిచూసుకొని తీసుకొని రావలెను ఈ సమావేశంలో ఎన్ఫోర్స్మెంట్ డీటీ వెంకటరెడ్డి సార్ డీఎస్ఓ ఆఫీస్. ఎన్ఐసి పీఎంయు చెన్నకేశవ మరియు రామాపురం డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎస్ చాన్ భాషఉపాధ్యక్షుడు మహేశ్వర రాజు డీలర్లు పాల్గొన్నారు

## వరంగల్ - ఖమ్మం - నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట అక్టోబర్ 24 మనం ప్రజలు ప్రతినిధి కృష్ణ**త్వరలో జరగనున్న వరంగల్–ఖమ్మం - నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎన్నిక ల ఇంచార్జ్ గా నర్సంపేట నియోజకవర్గానికి నియమితులైన శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని ఈరోజు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఓటరు నమోదు ప్రక్రియ పైన చర్చించడం జరిగింది.

## వర్ధన్నపేట ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు




**మన ప్రజలు న్యూస్ (పర్వతగిరి)** వర్ధన్నపేట మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై పదవి బాధ్యతలు స్వీకరించిన బి ప్రవీణ్ ను ఈ రోజున వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లో తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జన్ను నరసయ్య వరంగల్ జిల్లా ఇన్చార్జి తాటికాయల వివేకనంద చౌటపల్లి సొసైటీ డైరెక్టర్ బెల్లం కుమార్ స్వామిలు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన దేవాంగపురి యువకులు

### ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సమక్షంలో చేరికలు

**అక్టోబర్ 24 మనం ప్రజలు:** చీరాల మండలం దేవాంగపురి కృపానగర్‌కు చెందిన పలువురు యువకులు శనివారం చీరాల టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ సీనియర్ నాయకుడు సిద్ది వెంకటబుచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో మంకేనా అశోక్, కోచెరా దేవా, యేరిచర్ల సంతోష్‌తో పాటు పలువురు యువకులు పార్టీలో చేరగా, ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో దేవాంగపురిలో టీడీపీ బలోపేతానికి యువకుల చేరిక దోహదపడుతుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సూర్య కథనంపై 108 యాజమాన్యం వివరణ

### మానవతా దృక్పథంతోనే మృతదేహాన్ని తరలించడంలో సహకరించాం

### ప్రమాద ఘటనపై స్పందించిన ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్, మేనేజర్ భరత్ కుమార్

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 మనం ప్రజలు న్యూస్** అంబులెన్స్ అరగంట పాటు పెట్రోల్ బంకు వద్ద ఎందుకు ఆగిందంటూ సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనంపై 108 యాజమాన్యం స్పందించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను 108 ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్, మేనేజర్ భరత్ కుమార్ వెల్లడించారు.రాయపర్తికి చెందిన 108 అంబులెన్స్‌కు రోడ్డు ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే సిబ్బంది స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్నారని తెలిపారు. అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని వెంటనే వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. అక్కడ వైద్యులు పరీక్షించి సదరు వ్యక్తి మృతి చెందినట్లు నిర్ధారించారని పేర్కొన్నారు.అనంతరం ఆర్ఎంఓ మృతదేహాన్ని మార్చురీకి తరలించాలని అంబులెన్స్ సిబ్బందిని కోరినట్లు తెలిపారు. దీంతో సిబ్బంది మృతదేహాన్ని హెచ్‌పీ పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న మార్చురీకి తరలించినట్లు వివరించారు..ఈ ఘటనలో 108 సిబ్బంది ఎలాంటి స్వార్థపూరిత ఆలోచనతో వ్యవహరించలేదని, మానవతా దృక్పథంతోనే సహకరించారని యాజమాన్యం స్పష్టం చేసింది. ఆపద సమయంలో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించడంతోపాటు, అవసరమైన సందర్భాల్లో తోటి మనిషికి సహాయం చేయడం కూడా మానవతా బాధ్యతగా భావిస్తామని పేర్కొంది.108 సేవలు అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తున్నాయని, ఈ ఘటనలో



సిబ్బంది వ్యవహరించిన తీరును వాస్తవ పరిస్థితుల నేపథ్యంలో అర్థం చేసుకోవాలని ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్, మేనేజర్ భరత్ కుమార్ కోరారు

# అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ కింగ్స్ జైత్రయాత్ర సి ఆర్ వై ఏ 2026లో మరో ఘన విజయం




**మనం ప్రజలు/హన్మకొండ** సి ఆర్ వై ఏ 2026 క్రికెట్ టోర్నమెంట్‌లో అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డికి చెందిన వరంగల్ కింగ్స్ జట్టు మరో అద్భుత విజయాన్ని నమోదు చేసి తన సత్తా చాటింది.

లిరాన్ లియోస్ జట్టుతో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో వరంగల్ కింగ్స్ 94 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది.జట్టు యజమాని అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి ప్రోత్సాహం, ఆటగాళ్ల పట్టుదల వరంగల్ కింగ్స్ విజయ పరంపరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.తొలుత బ్యాటింగ్ చేసిన వరంగల్ కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 257 పరుగుల భారీ స్కోరు సాధించింది. యెరువ మహేష్ రెడ్డి కేవలం 36 బంతుల్లో 105 పరుగులతో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడగా, నిఖిల్ రెడ్డి, అంబటి లౌర్డు రెడ్డి కీలక పరుగులు సాధించారు. అనంతరం బరిలోకి దిగిన లిరాన్ లియోస్ జట్టును వరంగల్ కింగ్స్ బౌలర్లు కట్టడి చేసి 163 పరుగులకే ఆలౌట్ చేశారు.కీర్తి కుమార్ రెడ్డి నాలుగు వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి వరంగల్ కింగ్స్ జట్టు వరుస విజయాలతో టోర్నమెంట్‌లో తన ఆధిపత్యాన్ని చాటుకుంటూ క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంటోంది.జట్టును విజయపథంలో నడిపిస్తూ ఆటగాళ్ల ప్రతిభకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డికి క్రీడాభిమానుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

టీమ్ ఏబిఆర్ తరఫున అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డికి, వరంగల్ కింగ్స్ జట్టు సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు. రాబోయే మ్యాచ్‌లలోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం.

# ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు ..కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు

**మన ప్రజల న్యూస్ (బ్యూరో పర్వతగిరి)**వరంగల్‌లోని ఆరేపల్లి వద్ద ఎస్సారెస్పీ ప్రధాన కాలువలను పరిశీలించినమాజీ మంత్రి వర్యులుఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ ప్రజల పండుగైన బతుకమ్మకైనా నీళ్లు అందించలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులకు సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడిందిరైతులకు నీళ్లివ్వడం చేతకాక చేతులెత్తేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం! కాలువల్లో నీళ్లు పారాల్సిన సమయంలో ఎడారిని తలపిస్తున్న పరిస్థితులు కాంగ్రెస్ పాలనలోని అసమర్థతకు నిదర్శనమని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు... ప్రభుత్వ నిర్లక్ష్యం, ప్రణాళికా





వైఫల్యంతో రైతులపై రుద్దుతున్న కరువని ధ్వజమెత్తారు. పండుగలకు నీళ్లు లేవ పంటలకు భరోసా లేదు రైతులకు సమాధానం చెప్పే పాలకులే లేరు! తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న ఈ దుస్థితికి బాధ్యత వహించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటికైనా కళ్లు తెరిచి ఎస్సారెస్పీ కాలువలకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో పాటు ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారులి

# అన్నారం గ్రామం లో సాగు భూమి సంరక్షణ కార్యక్రమం నిర్వహణ

**మనం ప్రజలు న్యూస్** పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామం లో గ్రామ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ అధ్యక్షణ లో ఉపసర్పంచ్ యాకాంత కార్యదర్శి నిమ్మల రాజు ఏనుమముల మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి కల్లెడ సొసైటీ డైరెక్టర్ మోతపోతుల సుదర్శన్ కారోబార్ గుండా యాకయ్య అన్నారం గ్రామ పాలకవర్గం మరియు దుప్పతండా సర్పంచ్ తిరుపతి వారి అద్వర్యం లో అన్నారం గ్రామ రైతులు గ్రామ ప్రజల సమక్షం లో సాగు భూమి సంరక్షణ కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిధులుగా విచ్చేసినటువంటి పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి ఏ వో శశికాంత్ పశు వైద్య డాక్టర్ రాజు హాజరయ్యారు ఏ వో శశికాంత్ మాట్లాడుతూ మన తెలంగాణ లో ఎల్ నినో ప్రభావం తో వాతావరణం లో మార్పులు జరిగి వర్షలు సరిగా పడక సాగు నీరు లేక రైతులు నష్టపోయే ప్రమాదం ఉన్నందున వరి నట్లు తక్కువగా వేయండి మీరు పంటలు పండించే వాతావరణం లో మీ బోరులల్లో గాని మీ బావులల్లో గాని నీటి శాతం ఎక్కువగా ఉంటే వరి నట్లు వేసుకోవచ్చు కానీ సాధ్యమైనంత వరకు ఆరు తడి పంటలు పండించండి సెనగలు పెసర్లు పల్లీలు బొబ్బర్లు పసుపు లాంటి పప్పు ధన్యలు పండించండి రైతులు మీ పంట పోలల్లో నీటి కొరత లేకుండా ఉండటానికి ప్రభుత్వ స్కీమ్ ద్వారా ఫామ్ ఫండ్ నీటి గుంతలు తవ్వించుకోండి ఆ నీటి గుంతలు ఉండటం వాళ్ళ పంటలకు ఆరు తడి ఉంటుంది అందులో చేపపిల్లలు పోసుకొని పెంపకం చేసుకోవచ్చు పశువులకు నీటికొరత లేకుండా వాటి దాహర్తి తీరుతుంది అలాగే పశు



వుల సంరక్షనకు ప్రభుత్వం స్కీమ్ ద్వారా రేకుల షెడ్డు నిర్మించుకోవచ్చు కోళ్ల ఫామ్ కూడా నిర్మించుకొని కోళ్ల పేపకం చేయవచ్చు అని రైతులకు దిశా నిర్దేశం చేశారు

# కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు...



**మన ప్రజలు న్యూస్ (బ్యూరో పర్వతగిరి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రతిష్ఠాత్మక కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్లి పంప్‌హౌస్‌లను శనివారం రోజున బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద గౌడ్, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు సందర్శించి పరిశీలించారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...
హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరాకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సమకూర్చుకోవడం ప్రజలకు ఆర్థిక భారంగా మారుతోందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరా కోసం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఖాళీ బిందెలతో జలమండలి కార్యాలయం ఎదుట నిరసనలు తెలిపిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలతో కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసిందని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలతో పాటు పరిశ్రమలకు, వ్యవసాయానికి నీటిని అందించాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం సాగునీరు, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు.ప్రస్తుతం హైదరాబాద్‌లో తాగునీటి సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ప్రభుత్వం తన పాలనాపరమైన లోపాలను సరిదిద్దుకోవాల్సింది పోయి, ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేస్తూ ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు.ప్రభుత్వానికి ప్రజల సమస్యలు తెలియజేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం, ఇంటెలిజెన్స్ వ్యవస్థపై కూడా ఉందని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.ప్రతిపక్ష నాయకులపై బెదిరింపులకు దిగడం కాకుండా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.



## ఎన్ హెచ్ ఎం. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**వారు చేస్తున్నా సమ్మె కు సంపూర్ణ మద్దతు**
**బి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**




**నర్సంపేట అక్టోబర్ 24 మనం ప్రజలు ప్రతినిధి కృష్ణ**నేషనల్ హెల్త్ మిషన్ (చీఎవీ) లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ఈరోజు వారికి మద్దతుగా బి ఆర్ టి యు. జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత జిల్లా కార్యదర్శి గోలి సంధ్యలి ధర్నా లో కూర్చోవడం జరిగింది ఈ సందర్భంగా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజులి మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని 12 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా 17 విభాగాలలో పనిచేస్తున్న 17వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి అప్పటివరకు పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పి మూడు సంవత్సరాలు గడిచిన ఆ ప్రయత్నాలు లేదని ఆవేదన వ్యక్తం చేశారు 90 శాతం పేద మధ్యతరగతి ప్రజలకు వీరి ద్వారానే వైద్యం అందుతున్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గత కొన్ని నెలల నుండి రాష్ట్రంలో ప్రత్యక్షంగా ఎక్కడ అమ్మబడటం లేదని ప్రజా వైద్య పైన ఈ ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్యం ఉందో దీనిని బట్టే అర్థమవుతుందని అన్నారు వీరు చేస్తున్న సమ్మెకు సంపూర్ణమస్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా నాయకులు తంగేళ్ల సుజాత పిట్టల శ్రీలత సృజన ,మాధవి తదితరులు పాల్గొన్నారు

## తాటి వనానికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



**మన ప్రజలు న్యూస్ పర్వతగిరి** మండల కేంద్రంలోని చర్చి సమీపంలో తాటివనాన్ని శనివారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు దీంతో తాటివ్వనం దగ్ధమైంది ఈ సంఘటనపై గౌడ సంఘం అధ్యక్షులు తీగల వీరస్వామి, ఉపాధ్యక్షులు కక్కెర్ల ఏకాంబరం సంఘటన స్థలానికి చేరుకొని బాధ్యులు ఎంతటి వారైనా తప్పించుకోలేరని వీరిపై చట్టరీత్యా చర్య కోసం ఎక్సైజ్ కార్యాలయాన్ని సంప్రదించనున్నట్లు తెలిపారు. గౌడ కులస్తుల జీవనోపాధికి తాటి చెట్లు మేలు చేస్తాయని వాటిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కక్కర్ల సాయిలు, శ్రీనివాస్ గౌడ్, వెంకన్న గౌడ్, శేఖర్ గౌడ్, యాకన్న గౌడ్ తదితరులు ఉన్నారు

# నల్లబెల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి.

**సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్**



**నల్లబెల్లి మండలం( మనం ప్రజలు)** న్యూస్ ఎల్ నినో వలన నల్లబెల్లి మండలంలో సాగు తాగునీరు ఎద్దడిపై నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితుల దృష్ట్యా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలనీ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సిపిఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి పరికి కోర్నేలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులలో మండలంలో 25 శాతం విస్తీర్ణంలో మాత్రమే వరిసాగు జరిగిందన్నారు.ఈ వరి పంటకు కూడా ఇప్పుడు నీరు అందకపోవడంతో కొంత మేర పొలాలు ఎండిపోతున్నాయన్నారు.పత్తి పంట దిగుబడి తగ్గిపోతుందన్నారు. మొక్క జొన్న మిర్చి పంటల పరిస్థితి కూడా ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. తాగునీరు ఎద్దడి తీవ్రం అవుతుందన్నారు. గ్రామ పంచాయతీలు నీరు సరఫరా చేయడానికి సరిపడా నీళ్ళులేకపోవడంతో రాబోయే రోజుల్లో రెండు మూడు రోజులకు ఒకసారి సరఫరా చేసే పరిస్థితులు కనపడుతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు ప్రజలు నీరు, విద్యుత్ పొదుపుగా వాడటంతో పాటు రానున్న రోజుల్లో మద్యంతో పాటు అనవసర వస్తువినియోగతత్వానికి దూరంగా ఉండాలన్నారు.ఇంకుడు గుంతలు ఇంటింటికో చెట్టు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రభుత్వం రైతుల పంట ఋణాలను రద్దు చేయడంతోపాటు ఇతర బ్యాంకు ఋణాలపై వడ్డీ మాఫీ చేయాలన్నారు. ప్రభుత్వమే ప్లాస్టిక్ కవర్ల తయారీ పరిశ్రమలు మూసివేయించాలన్నారు.ప్రభుత్వం ఆర్థిక దుబారా తగ్గించుకోవడంతో పాటు జీతభత్యాలపై సమీక్ష చేయాలన్నారు.ఆరు నెలల పాటు ప్రభుత్వంలోని సీఎంతో పాటు శాసన సభ్యులు తమ జీతాలను ప్రజల కోసం త్యజించాలన్నారు. పంట వేయని ప్రతి ఎకరానికి 30 వేల నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఉపాధిహామీ పథకం పనులతో చెక్ డ్యాంలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడంతో పాటు, తక్షణమే ప్రైవేటు విద్యా సంస్థల ఫీజులు నియంత్రణ చేస్తూ పేద మధ్యతరగతి ప్రజల పిల్లలకు మొత్తం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రైతుబందు పథకాన్ని సమీక్షించి పేద మధ్యతరగతి రైతాంగానికి మాత్రమే ఎడున్నర ఎకరాలకు మాత్రమే ఎకరానికి 15 వేలు ఇవ్వాలన్నారు. ఉచిత విద్యుత్ తో పాటు అందరికీ అన్ని ఉచిత పథకాలను సమీక్షించాలన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో కుంగిన పిల్లర్ల మరమ్మతులు 2027 వరకు పూర్తి చేసి సాగుతాగు నీరు అందిస్తామనీ చెప్పుతున్న ప్రభుత్వం ప్రాజెక్టు మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రాబోయే జూన్ వరకు నీరు నిలువకు సిద్ధం చేయాలన్నారు.నర్సంపేట నియోజకవర్గంలోని కరువు పరిస్థితుల ఆధారంగా నియోజకవర్గంలోని ఇతర మండలాలను కలుపుకొని ప్రత్యేకంగా నల్లబెల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటింప చేయడానికి గౌరవ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కృషి చేయాలన్నారు.కరువు మండలంగా ప్రకటించాలనీ సోమవారం ప్రజావాణిలో అధికారులకు మెమోరాండం ఇవ్వాలనీ, ప్రజలలో అవేర్ నెస్ కలిగించడానికి నవంబర్ రెండో తేదీన మండల కేంద్రంలో ర్యాలీ సభ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో చింతకింది కుమారస్వామి నాగెల్లి ప్రకాష్ నాగెల్లి శ్రీనివాస్ కడియాల మనోహర్ కడియాల క్రాంతి కుమార్ పాండవుల రాంబాబు మామిండ్ల మోహన్ రెడ్డి కొనకటి వీరమల్లు మామిండ్ల పెద్ద ఐలయ్య,బొద్దుల దశరథం వార్డు సభ్యులు పెద్దబోయిన రాజన్న నాగెల్లి అనిల్ పిట్టల ప్రవీణ్ వక్కల చంద్రమౌళి బూస కుమారస్వామి మార్త యాదగిరి వేముల రాజు తదితరులు పాల్గొన్నారు

## రైతుల పంటలు ఎండిపోతుంటే ఎర్రచెరువుకు నీళ్లెందుకు ?





**మనం ప్రజలు (న్యూస్) న్యూస్ )** జీజ=ఝూ×ూ ఫేజ్–3, ప్యాకేజీ–5 ప్రధాన కాలువ నుంచి ముదుచక్కలపల్లి గ్రామంలోని ఎర్రచెరువుకు నీటిని మళ్లిస్తున్నారనే ఆరోపణలపై అఖిల భారత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు రమేశ్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.సాగునీరు అందక రైతుల పంటలు ఎండిపోతున్న సమయంలో చెరువుకు నీటిని మళ్లించడానికి అనుమతులు ఎవరిచ్చారు? కాలువ అలైన్‌మెంట్‌కు అనుగుణంగానే నీటి మళ్లింపు జరుగుతోందా? చేపల కాంట్రాక్టుతో ఈ వ్యవహారానికి ఏమైనా సంబంధం ఉందా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ తక్షణమే విచారణకు ఆదేశించి, నీటి మళ్లింపునకు సంబంధించిన అనుమతులను పరిశీలించాలని కోరారు. నిబంధనల ఉల్లంఘన లేదా అధికారుల నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుల పంటలను కాపాడేందుకు వెంటనే సాగునీరు అందించాలని స్పష్టం చేశారు.రైతులకు న్యాయం జరిగేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యం వహిస్తే ఈ సమస్యను ఉన్నతాధకారుల దృష్టికి తీసుకెళ్తాం అని కొనకటి రమేశ్ రెడ్డి తెలిపారు.
ఇట్లు,
కొనుకటి రమేశ్ రెడ్డి
రాష్ట్ర అధ్యక్షులు
అఖిల భారత హిందూ మహాసభ

# ఎల్‌నినో ప్రభావాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి



**మనం ప్రజలు న్యూస్ (బ్యూరో పర్వతగిరి), అక్టోబర్ 24:**ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త లచర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శనివారం వర్ధన్నపేట, పర్వతగిరి, సంగెం, నెక్కొండ మండలాల్లోని పలు గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ, పర్వతగిరి మండలం సోమారం గ్రామపంచాయతీ, సంగెం మండలం తీగరాజుపల్లి, సోమ్లాతండా గ్రామపంచాయతీలు, నెక్కొండ మండలం పత్తిపాక గ్రామపంచాయతీల్లో చేపట్టిన ఫామ్ పాండ్ పనులు, గ్రామ సంఘాల (ఖూ) భవనాలు, సాగునీటి చెరువుల పనులను కలెక్టర్ పరిశీలించారు.వ్యవసాయ రంగంలో ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వరికి బదులు మొక్కజొన్న,కందులు ,మినుములు, సన్ ఫ్లవర్ , తదితర నూనె గింజలు పంటలు పండించాలని సూచించారు.ఈ సందర్భంగా పనుల వద్ద ఉన్న ఉపాధి కూలీలతో మాట్లాడి, పనుల పురోగతి, అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు గ్రామస్థాయిలో అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ పర్యటనలో డీఆర్డీవో నాగ పద్మజ, జడ్పీ సీఈవో వసంత, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## లితెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పాల్గొన్న మంత్రులు, నిమ్మాని శేఖర్ రావు




**మనం ప్రజలు (బ్యూరో పర్వతగిరి)**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ౠజజ) లీగల్ సెల్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సమావేశం హైదరాబాద్ లో చైర్మెన్ పొన్నం అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించగా, ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు గార్లతో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన న్యాయపరమైన అంశాలు, లీగల్ సెల్ బలోపేతం, పార్టీ కార్యక్రమాల్లో న్యాయవాదుల పాత్ర, రాజ్యాంగ విలువలు మరియు ప్రజాస్వామ్య పరిరక్షణకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, న్యాయపరమైన అంశాల్లో పార్టీకి అండగా నిలిచేందుకు లీగల్ సెల్ మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ సమావేశంలో మంత్రులతో పాటు లీగల్ సెల్ ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్



**అక్టోబర్ 24 మనం ప్రజలు:** జమాల్ పురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో ఇటీవల చనిపోయిన భైరబోయిన దూడమ్మ అనే వ్యక్తి కుటుంబాన్ని జమాల్ పురం గ్రామ సర్పంచ్ శ్రీ జున్ను కనుకయ్య యాదవ్ పరామర్శించారు. మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్ గారు మాట్లాడుతూ. గ్రామంలో ఎవరికి కష్టం వచ్చినా అండగా నిలబడటం నా బాధ్యతగా భావిస్తాను మృతురాలి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

బాధిత కుటుంబ సభ్యులు
వనపూల, గంగరాజు, శ్రీనివాస్ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు సర్పంచ్ చేసిన సహాయాన్ని కొనియాడుతూ, నిజమైన ప్రజా నాయకుడు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భైరబోయిన సదయ్య, పిడుగు రాంబాబు, గోదారి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం మల్య తండా గడ్డపార తండా భూక్య భాస్కర్ అంతిమయాత్రలో పాల్గొన్న బొంపెల్లి దేవేందర్ రావు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కాంటెస్ట్ జెడ్పిటిసి



**అక్టోబర్ 24 మనం ప్రజల్:** పర్వతగిరి మండలం గ్రామం మల్లె తండా గడ్డపార తండా జిపి సిబ్బంది అనారోగ్యంతో మరణించిన అంతిమయాత్రలో పాల్గొన్న బొంపెల్లి దేవేందర్ రావు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు భూక్య భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించి మనోధర్యం కల్పించి వారికి ఆర్థిక సాయం చేసినాడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కాంటెస్ట్ జెడ్పిటిసి మాట్లాడుతూ భూక్య భాస్కర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా అన్ని విధాల సాయం అందజేస్తామని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చినాడు అంతిమయాత్రలో పాల్గొన్న భూక్య మంజుల శ్రీనివాస్ సర్పంచ్ మల్లె తండా తొర్రి పద్మ యాదవ్ ఏనుగల్ సర్పంచ్ ఉప సర్పంచ్ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూత్ కన్వీనర్లు గ్రామ పెద్దలు గ్రామవాసులు తదితరులుడిపెండెంట్లపై స్పష్టత ఇవ్వకపోతే ఈనెల 20 నుంచి రామగుండంలో నిరవధిక దీక్ష జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపి,చేపట్టి తీరుతామని పాల్గొన్నారు

# చంద్రగిరిలో 142 నామినేషన్ల తిరస్కరణ..!

**-- ఓటమి భయంతోనే అడ్డగోలు తిరస్కరణలంటూ మోహిత్‌రెడ్డి ఆరోపణ**
**-- అధికారుల తీరుపై ఆర్డీవోకు అప్పీలు.. న్యాయపోరాటానికి సిద్ధం**
**-- నామినేషన్ల సందర్భంగా దాడులు, తప్పుడు కేసులు పెట్టారని విమర్శ**



**తిరుపతి, మనం ప్రజలు 24** చంద్రగిరి నియోజకవర్గంలో 142 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆరోపించారు. అధికారులను అడ్డు పెట్టుకుని అధికార పార్టీ నేతలు అడ్డగోలుగా నామినేషన్లను తిరస్కరింపజేశారని విమర్శించారు. తిరస్కరణలపై ఆర్డీవోకు అప్పీలు చేయడంతోపాటు, సంబంధిత రిటర్నింగ్ అధికారుల (ఆర్వో) తీరుపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**చిన్న కారణాలతో తిరస్కరణలు**

చంద్రగిరి నియోజకవర్గంలో 96 ఎంపీటీసీ స్థానాలకు గాను 94 స్థానాల్లో 304 నామినేషన్లు దాఖలయ్యాయని మోహిత్‌రెడ్డి తెలిపారు. పాకాల, చంద్రగిరి మండలాల్లో 16 చొప్పున, రామచంద్రాపురంలో 9, చిన్నగొట్టిగల్లులో 7, తిరుపతి రూరల్‌లో 40, ఎర్రావారిపాలెంలో 8 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని వివరించారు. ఎర్రావారిపాలెంలో ఆరు స్థానాలకు మాత్రమే నామినేషన్లు దాఖలయ్యాయని పేర్కొన్నారు. చిన్నచిన్న కారణాలు చూపుతూ 142 మంది అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించారని ఆరోపించారు. చిన్నగొట్టిగల్లు మండలంలో ఏడు ఎంపీటీసీ స్థానాలకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను తొలుత ఆమోదించిన ఆర్వో.. సాయంత్రానికి రెండు స్థానాల్లో నామినేషన్ల తిరస్కరణను ప్రకటించారని తెలిపారు. నామినేషన్ల పరిశీలనలో పారదర్శకత పాటించాల్సిన అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని విమర్శించారు. తిరస్కరణకు గురైన అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని చెప్పారు.

**దాడులు చేసి భయపెట్టారు**

నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, కార్యకర్తలపై దాడులు జరిగాయని మోహిత్‌రెడ్డి ఆరోపించారు. తమిళనాడు నుంచి సుమారు 1,200 మందిని తీసుకొచ్చి మండలానికి 200 మంది చొప్పున పంపించి భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పెద్ద సంఖ్యలో వ్యక్తులను మోహరించి దాడులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. చంద్రగిరిలో దయ్యాల మాధవరెడ్డి, విజయ్ ఆచారి, రాము సహా పలువురు పార్టీ కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. దుర్గసముద్రంలో ఎస్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లిన సమయంలో దాడి జరిగిందని ఆరోపించారు. అభ్యర్థులకు రక్షణగా మాజీ సైనికులు వెళ్లినందుకు వారిపై తప్పుడు కేసులు నమోదు చేశారని విమర్శించారు. నామినేషన్ల తిరస్కరణలు, దాడుల వ్యవహారాలపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి, న్యాయపరంగా ముందుకెళ్తామని మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# అధికార పక్షానికి 'ఆర్వో' సరెండర్!

**-రామచంద్రాపురం మండలంలో ప్రజాస్వామ్యానికే తూట్లు**
**-కల్లబొల్లి కారణాలతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ**
**-తొమ్మిది సెగ్మెంట్లలో నాలుగు ఆమోదం. ఐదు రిజెక్ట్!**
**-అధికార పార్టీ నేతల ఆదేశాల మేరకే రిటర్నింగ్ ఆఫీసర్ కీలుబొమ్మలా వ్యవహరించారని మండిపాటు**
**-సీసీటీవీ కెమెరాలను పైకి తిప్పేసిన అధికారులు**



**రామచంద్రపురం,మనం ప్రజలు అక్టోబర్ -24**రామచంద్రాపురం: మండలంలో నామినేషన్ల పరిశీలన ఘట్టం తీవ్ర విమర్శలకు, ఎన్నికల అధికారుల పనితీరుపై అనుమానాలకు తావిస్తోంది. ఎన్నికల ప్రక్రియను నిష్పాక్షికంగా నిర్వహించాల్సిన రిటర్నింగ్ ఆఫీసర్, అధికార పార్టీ నాయకుల చేతిలో కేవలం ఒక 'కీలుబొమ్మ'గా మారిపోయారని వైఎస్సార్‌సీపీ నాయకులు, అభ్యర్థులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నామినేషన్ల పరిశీలనలో ఇక్కడ ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా హసనం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**తిరస్కరణలు!**మండల పరిధిలోని తొమ్మిది సెగ్మెంట్లలో పోటీ చేసేందుకు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు, నాయకులు ఎంతో ఉత్సాహంగా నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, పరిశీలన సమయంలో ఆర్వో అధికార పక్షం చెప్పినట్లే నడుచుకున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "చెక్ లిస్ట్‌లు లేవు", అప్లికేషన్‌లో చిన్నపాటి పొరపాటులను లోపాలున్నాయి" అంటూ అత్యంత చిన్నచిన్న, పూరించదగిన అంశాలను సైతం సాకుగా చూపి వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్లను వరుసపెట్టి తిరస్కరించారు. తొమ్మిది సెగ్మెంట్లకు సంబంధించి కేవలం నాలుగు నామినేషన్లను మాత్రమే ఆమోదించింది. వాటిలో అనుపల్లి, సికె పల్లి, నడవలూరు, దేసూరికండ్రిగ, మినహాయించి మిగిలిన నామినేషన్లన్నింటినీ తోసిపుచ్చడం వెనుక తీవ్ర రాజకీయ కుట్ర దాగి ఉందని ప్రతిపక్షం ఆరోపిస్తోంది.

**కంట్రోల్ రూమ్‌గా మారిన నామినేషన్ కేంద్రం**

అధికార పార్టీ నాయకులు నేరుగా నామినేషన్ల కేంద్రంలోనే తిష్టవేసి, ఆర్వోపై ఒత్తిడి తెచ్చారని అభ్యర్థులు ఆరోపించారు. నిబంధనల ప్రకారం అభ్యర్థులకు సరిదిద్దుకునే అవకాశం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, అధికారులే అధికార పక్షంతో చేతులు కలిపి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల అధికారి హోదాను మరచి, అధికార పార్టీ తొత్తుగా ప్రవర్తించడం ఘోరమని విమర్శించారు. ఆర్వో ఏకపక్ష వైఖరిపై వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నామినేషన్ల కేంద్రంలో జరిగిన అక్రమాలు, అధికార పార్టీ నాయకుల ప్రమేయం, అధికారుల ఒత్తిళ్లు అంతా అక్కడ ఉన్న సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డు ఆధారంగానైనా న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు వీలు లేకుండా కెమెరాలను పైకి తిప్పేసారని ఆరోపించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఆర్ఓ ఎన్నికల అధికారి చెక్ లిస్ట్‌లు లేవనే సాకుతో, నామినేషన్లను సక్రమంగా పరిశీలించకుండానే తిరస్కరించడం చట్టవిరుద్ధం. నామినేషన్ల కేంద్రంలోని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఎన్నికల కమిషన్‌తో పాటు ఉన్నత న్యాయస్థానాన్ని హైకోర్టు ఆశ్రయిస్తాం. న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదు."



# ఇందిరమ్మ ఇళ్ల నిజమైన లబ్ధిదారుల ఎంపిక సర్పంచుల అధ్యక్షతన చేపట్టాలి

**నల్లబెల్లి మండలం మనం ప్రజలు** (న్యూస్ )జీవో నంబర్ 33, హైకోర్టు ఆదేశాలను తక్షణమే అమలు చేయాలి అంటూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ డిమాండ్‌చేశారు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంర్ 33, హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచుల అధ్యక్షతన నిర్వహించే గ్రామసభల ద్వారా పారదర్శకంగా చేపట్టాలని బీఆర్ఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ డిమాండ్ చేశారు. శనివారం నల్లబెల్లిలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

2025 డిసెంబరులో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగి సర్పంచులు బాధ్యతలు చేపట్టినప్పటికీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో వారికి తగిన ప్రాధాన్యం కల్పించడం లేదని వారు విమర్శించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోకు విరుద్ధంగా సర్పంచులను పక్కనపెట్టి కమిటీ సభ్యుల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేపడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎంపిక ప్రక్రియ జరగకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.

నల్లబెల్లి సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపికలో సర్పంచులకు బాధ్యతలు కల్పించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు. ఈ వ్యవహారంలో సర్పంచులకు అనుకూలంగా కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, అధికారులు వాటిని అమలు చేయకుండా కమిటీ సభ్యుల ద్వారా ఎంపిక ప్రక్రియ కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కోర్టు ఆదేశాలను గౌరవించి, ప్రభుత్వ జీవో ప్రకారం ఎంపిక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో కొందరు అధికార పార్టీ నాయకులు ప్రొసీడింగ్స్ చూపిస్తూ పేద లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన డిమాండ్‌రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 33, హైకోర్టు ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచుల అధ్యక్షతన నిర్వహించే గ్రామసభల ద్వారానే చేపట్టాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కమిటీ సభ్యుల ద్వారా జరుగుతున్న ఎంపిక ప్రక్రియను నిలిపివేసి, అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు.

ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లబెల్లి మండలవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డాక్టర్ బానోతు సారంగపాణి, చెట్టుపల్లి మురళీధర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సర్పంచుల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు పులి రమేష్ గౌడ్, జాటో రవి చిన్న, గౌరవాధ్యక్షులు మచ్చిక రవి, క్లస్టర్ ఇంచార్జి ఇంగ్లీ శివాజీ, సర్పంచులు దండెం సంపత్, నాగెల్లి జ్యోతి ప్రకాష్, మంద సుజాత రాజిరెడ్డి గార్లతోపాటు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ పార్టీ నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.